# బీర్బల్ పెయింటింగ్

ఒకరోజు అక్బర్, బీర్బల్ తో- "బీర్బల్ నీవు నీ ఊహ శక్తితో నా యొక్క బొమ్మను గీయాలి" అని అడిగాడు. అందుకు బీర్బల్- "మహారాజా! నేను ఒక మంత్రిని, నేనేలా మీ బొమ్మని గీయగలను". వెంటనే అక్బర్ కోపంకి వచ్చి -"నీకు ఒక వారం రోజులు సమయం ఇస్తాను, ఈ వారం లోపల నీవు నా బొమ్మ గీయకుంటే, నిన్ను ఉరితీస్తాము" అని అన్నాడు.

తెలివి గల ఆ బీర్బల్ ఒక ఉపాయంను ఆలోచించాడు. వారం తర్వాత బీర్బల్ ఒక మూసి ఉన్న ఫ్రేమ్ ను తీసుకొని రాజ సభకు వెళ్ళాడు. అక్బర్, బీర్బల్ తన ఆజ్ఞను శిరసావహించాడని సంతోషంతో దానిపై ఉన్న కవర్ ను తొలగించాడు.

సభలోని వారందరూ ఏదో తప్పిదం జరిగిందని, ఇగ బీర్బల్ ను రాజు శిక్షిస్తాడని భావించి చాలా సంతోషంతో ఆ ఫ్రేమ్ ను చూడసాగారు.

ఆ బొమ్మలో ఏమియూ లేదు, కేవలం మైదానం మరియు ఆకాశం మాత్రమే ఉంది. ఆ మైదానంలో కొన్ని గడ్డి మొక్కలు మాత్రమే ఉన్నాయి. అక్బర్ కి కోపం వచ్చి, ఇది ఏమిటని?అడిగాడు. అందుకు బీర్బల్- "ఒక ఆవు గడ్డిని మేస్తున్నది" అని చెప్పాడు.

అక్బర్, మరి ఆవు ఏది? గడ్డి ఏది? అని అడిగాడు. అందుకు బీర్బల్-"మహారాజా! నేను నా ఊహ శక్తిని వాడి ఈ బొమ్మను గీశాను. ఆవు గడ్డిని మేసి, తన పాకకు వెళ్ళింది అని చెప్పాడు. అక్బర్, బీర్బల్ తెలివితేటలకు అతనిని మెచ్చుకున్నాడు.

ms badi.com

LIVEWORKSHEETS